క్లుప్తంగా

బాధితులకు చెక్కుల పంపిణీ



నర్సాపూర్: చెక్కులు అందిస్తున్న సునీతారెడ్డి

నర్సాపూర్: అనారోగ్యం పాలై చికిత్స పొందిన బాధితులకు సీఎంఆర్ఎఫ్ వరంగా పని చేస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి చెప్పారు. ఆమె శనివారం పలువురు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. శనివారం కొల్చారం, వెల్దుర్తి, హత్నూర తదితర మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సునీతారెడ్డి చెక్కులు అందజేశారు.

సీలింగ్ ఫ్యాన్లు అందజేత



ఫ్యాన్లు అందిస్తున్న జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని రత్నాపూర్ ఉన్నత పాఠశాలకు జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా శనివారం 10 సీలింగ్ ఫాన్లు అందజేశారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. పదిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి విద్యార్థికి రూ.10 వేలు, రెండవ విద్యార్థికి రూ.5 వేల నగదు ఇస్తానని చెప్పారు. ఇదే గ్రామానికి చెందిన బొగ్గుల రాములు ప్రమాదవశాత్తు చెయ్యి కోల్పోవడంతో రూ.5000 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాలమ్మ, ఎంపీటీసీ వాణి, ఉప సర్పంచ్ శోభ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంమోహన్‌రెడ్డి ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాలకు ఆదివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ట్రాన్స్ కో ఏఈ దుర్గప్రసాద్ శనివారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు చండి, గోమారం, సికింద్లాపూర్, శభాష్‌పల్లి సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. సబ్‌స్టేషన్ల మరమ్మతుల్లో భాగంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

చాకరిమెట్లలో ప్రత్యేక పూజలు



స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ శ్రీనివాస్, ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, సిబ్బంది ఉన్నారు.

కనుల పండువగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం



కల్యాణోత్సవంలో భక్తులు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని గవ్వలపల్లిలోని శ్రీరామలింగేశ్వర ఆలయం వద్ద శనివారం పార్వతీ పరమేశ్వరుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ యాదవ రావు దంపతుల ఆధ్వర్యంలో జరిగిన కల్యాణోత్సవంలో జెడ్పీటీసీ మాధవిరాజు దంపతులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

క్రీడాకారులను ప్రోత్సాహం అభినందనీయం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

నర్సాపూర్ రూరల్: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని జెడ్పీటీసీ బాబియ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని మహ్మదాబాద్‌లో రూప్‌సింగ్ నాయక్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మహ్మదాబాద్, మాడాపూర్, చిప్పల్‌తుర్తి సర్పంచ్‌లు పద్మ శంకర్, ఉమ్లా నాయక్, శ్యామల లక్ష్మణ్ గౌడ్, బీజేపీ యువ నాయకుడు సురేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



చిన్నశంకరంపేట(మెదక్): అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీపాఠశాలలో అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ... విద్యార్థుల జీవితాల్లో పదో తరగతి కీలకమైందన్నారు. ప్రశాంతంగా చదివి, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు పొందాలని కోరారు. ప్రతీ ఒక్కరు ఉన్నత గ్రేడ్ వచ్చేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పట్లోరి మాధవిరాజు, పాఠశాల హెచ్ఎం విశ్వనాథం, సర్పంచ్ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజు, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు. అనంతరం మండలంలోని కొర్విపల్లి గ్రామంలో రూ.12 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మామల్లేశం, ఎంపీటీసీ జయమ్మ పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): పదో తరగతి పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం కౌడిపల్లిలోని ఏ, బీ పరీక్ష కేంద్రాలతో పాటు ముట్రాజ్‌పల్లి పరీక్ష కేంద్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ తారాబాయ్ పరిశీలించారు. కేంద్రాల వద్ద సంపూర్ణ పారిశుద్ధ్యం ఉండాలని సూచించారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఫ్యాన్లు, లైట్లు ఏర్పాట్లు చేయాలని హెచ్‌ఎంలు, చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మండలంలోని పది ఉన్నత పాఠశాలలు, మూడు గురుకుల పాఠశాలలకు చెందిన 561 మంది విద్యార్థులు మూడు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారు. దీని కోసం విద్యార్థులు గదుల వారీగా కేటాయించి హాల్‌టికెట్ నంబర్లను వేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాధాకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్ స్వరూపరాణి, డిపార్ట్‌మెంటల్ అధికారి శంకరయ్య తెలిపారు. శనివారం పరీక్షల ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రశ్నపత్రం ఇచ్చేటప్పుడు, జవాబు పత్రాలను తీసుకునేప్పుడు జాగ్రత్త పాటించాలన్నారు.

చేగుంట(తూప్రాన్): విద్యార్థులు చేతిరాతను ముత్యాలహారంలోని వరుసలా అందంగా రాయడం నేర్చుకోవాలని చేతిరాత నిపుణుడు ఎజాజ్ అహ్మద్ అన్నారు. మండల కేంద్రం చేగుంటలోని గీత పాఠశాలలో విద్యార్థులకు చేతిరాతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కల్యాణి, కరస్పాండెంట్ బీవీ ప్రసాద్, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో ఏడు సెంటర్లు

నర్సాపూర్: నర్సాపూర్‌లో పదో తరగతి పరీక్షల నిర్వహణకు ఏడు సెంటర్లు ఏర్పాటు చేశామని ఎంఈఓ బుచ్చానాయక్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 3 నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని అన్నారు. ఏడు సెంటర్లలో 1080 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని చెప్పారు. పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష హాల్‌లోకి విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లు తీసుకురావొద్దని సూచించారు. విద్యార్థులు పరీక్ష సమయానికి గంట ముందు సెంటర్‌కు చేరుకోవాలని వివరించారు.



కౌడిపల్లి(నర్సాపూర్): పరీక్ష కేంద్రాల్లో హాల్‌టికెట్ నంబర్లు వేస్తున్న ఉపాధ్యాయులు

'రాహుల్‌పై సస్పెన్షన్ ఎత్తి వేయాలి'



నర్సాపూర్: మాట్లాడుతున్న నాయకులు



రామాయంపేట(మెదక్): మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్: కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీపై పార్లమెంట్ సభ్యుడిగా సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రిజ్వాన్ డిమాండ్ చేశారు. ఆయన శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ...పలువురు బీజేపీ ఎంపీలపై, ఎమ్మెల్యేలపై కేసులు ఉన్నా, శిక్షలు పడినా.. వారి సభ్యత్వాలను ఎందుకు రద్దు చేయలేదని ప్రశ్నించారు. సమావేశంలో పార్టీ నాయకులు శ్రీనివాస్‌గుప్తా, ఆంజనేయులుగౌడ్, చందన్‌రెడ్డి, అశోక్‌గౌడ్, రషీద్, అజ్మత్, సురేష్, ఉదయ్‌కుమార్, రాధాకిషన్‌గౌడ్ పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): పట్టణంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, మండలాధ్యక్షుడు శ్యాంరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, ఎంపీటీసీ నాగులు, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కుమార్, పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షుడు బాబు, శంకరయ్య, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగం గౌడ్, యూత్ అధ్యక్షుడు వినోద్, సేవాదళ్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, జనగామ వెంకట్, మహేందర్, రాజయ్య పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోతరాజ్ రమణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఉదయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజాగౌడ్, స్వామి తదితరులు న్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహరెడ్డి, రాష్ట్ర నాయకుడు మల్లేశం, సేవాదళ్ మండల అధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్ మండల సీనియర్ నాయకులు నంబూద్రిగుప్తా, సొసైటీ డైరెక్టర్ కృష్ణాగౌడ్, మైసయ్య, శేఖులు పాల్గొన్నారు.

'రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి'



దీక్ష చేస్తున్న అఖిలపక్షం నాయకులు

రామాయంపేట(మెదక్): రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో రామాయంపేటలో దీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం నాటికి ఈ దీక్షలు ఆరో రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ప్రకటించే వరకు విశ్రమించమని, ఆందోళన తీవ్రతరం చేస్తామని వారు ప్రకటించారు. దీక్షలకు రాజకీయ పార్టీలతో పాటు కుల సంఘాలు, యువజన సంఘాల ప్రతినిధులు తమ మద్దతు ప్రకటించాయి.

ఇళ్ల స్థలాలు కేటాయించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

శివ్వంపేట(నర్సాపూర్): జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని శివ్వంపేట మండల జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో మండల జర్నలిస్టులు కలెక్టర్ రాజర్షిషాకు శనివారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు మల్లేశ్, అజీజ్, నటరాజ్‌గౌడ్, వెంకటేష్, రాజు, పాపోగౌడ్, బాలేష్, మహేశ్‌గౌడ్, కిషోర్‌గౌడ్, సురేస్, ప్రకాష్, వెంకటస్వామి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

కౌడిపల్లి(నర్సాపూర్): వాతావరణ మార్పులతో పంటలకు తెగులు, చీడపీడలు సోకే ఆస్కారం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏఓ స్వప్న తెలిపారు. మండలంలోని తునికి, వెంకట్రావ్‌పేట గ్రామాల్లో వరి పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓ రాజశేఖర్‌గౌడ్ రైతులున్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేటలో మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి క్షేత్రస్థాయిలో పర్యటించి వరి పొలాలను పరిశీలించారు. ఏఓ వెంట ఏఈఓ నిరోష, మండల రైతు సంఘం అధ్యక్షుడు రాజాగౌడ్, రైతులు ఉన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని చెట్లగౌరారం గ్రామంలో పంటలను వ్యవసాయ అధికారి రాజశేఖర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓ సచిన్, రైతులున్నారు.

అల్లాదుర్గం(మెదక్): వరికి అగ్గి తెగులు సోకి పంట నాశనమవుతాయని రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తే నివారించవచ్చని మండల ఏఓ రాజేశ్ చెప్పారు. శనివారం మండల పరిధిలోని సీతానగర్, రాంపూర్ గ్రామాల్లో వరి పంటను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓలు అమృత్, నవీన్‌కుమార్, మహేశ్, విఠల్‌రావు పాల్గొన్నారు

సంక్షిప్త వార్తలు

◆ **రాగిజావ అందజేత**



నర్సాపూర్‌రూరల్: మండలంలోని అవంచ హైస్కూల్లో పోషణ పక్వాడాలో భాగంగా పిల్లలకు డెమో రాగి జావ చేసి, చూపించి తాగించారు. హెల్ప్ లైన్, గుడ్ టచ్ , బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. సెక్రెటరి, ఎంపీటీసీ, అంగన్‌వాడీ టీచర్స్ పాపారాణి, పద్మ, జ్యోతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

◆ **ఇళ్ల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు అందించండి**

చిన్నశంకరంపేట(మెదక్): అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో నివాస గృహాలు నిర్మించుకున్న వారు ప్రభుత్వ క్రమబద్ధీకరణకు మీ సేవా ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ మహేందర్‌గౌడ్ కోరారు.

◆ **అభివృద్ధి పనుల పరిశీలన**



కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లి బాలికల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల జరుగుతున్న మన ఊరు – మనబడి పనులను ఐబీ ఏఈ రవిమోహన్ శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఎస్‌ఎంసీ చైర్మన్‌లు రంగేష్, సర్వన్ తదితరులున్నారు.

◆ **మధ్యాహ్న భోజనం తనిఖీ**

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలోని ఉన్నత పాఠశాలను శనివారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి, వార్డుసభ్యుడు తిరుమలేశ్, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రాధకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

◆ **కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు**



కొల్చారం(నర్సాపూర్): మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై శనివారం తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ .. మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ గణేశ్ రెడ్డి, ఏఓ శ్వేతా కుమారి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలు, ఐకేపీ అధికారులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి లోటుపాట్లు రాకుండా తగిన చర్యలకు ముందస్తు సమావేశాన్ని తహసీల్దార్ భిక్షపతి వివిధ శాఖల అధికారుల శనివారం సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పక్కాగా వీటిని ట్యాబ్‌ల్లో ఎంట్రీ చేయడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ అధికారి రాజశేఖర్, ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, ఏఈఓ నరేందర్, సీసీలు కృష్ణవేణి, విజయలక్ష్మీ, శోభరాణి తదితరులున్నారు.

◆ **సికింద్రాబాద్ బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్‌గా సతీష్‌గౌడ్**

చిన్నశంకరంపేట(మెదక్): సికింద్రాబాద్ బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చిన్నశంకరంపేట మండలంలోని చందాపూర్ గ్రామానికి చెందిన యువ న్యాయవాది చెన్నగొని సతీష్‌గౌడ్ గెలుపొందారు.

◆ **రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

పాపన్నపేట(మెదక్): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తహసీల్దార్ మధుసూదన్ కోరారు. శనివారం మండల కార్యాలయంలో అధికారులు, హార్వేస్టర్ యజమానులు, సొసైటీ చైర్మన్‌లు, మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జగదీశ్వరా చారి, ఏఎస్ఐ సంగన్న, సొసైటీ చైర్మన్‌లు తదితరులు ఉన్నారు.

◆ **'బీఆర్ఎస్ ఖేల్ ఖతం'**

పాపన్నపేట(మెదక్): బీఆర్ఎస్ ఖేల్ ఖతం అవుతుందని డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. శనివారం ఆయన మండలంలోని అన్నారం గ్రామంలో యువకులకు వాలీబాల్ కిట్‌లు అందజేశారు. కార్యక్రమంలో యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడు రాంచందర్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్, శ్రీమాన్‌రెడ్డి, శ్రీనివాస్, రమేశ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, సతీష్, సత్యం, నాగరాజు, బలవంత్‌రావు పాల్గొన్నారు.

◆ **పరీక్షకు ఏర్పాట్లు పూర్తి**



నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని పది పరీక్షల విభాగం సీఎస్ శ్రీనివాస్ పరిశీలించారు. మండల స్పెషల్ అధికారి శివ కేశవ నందన్, డీవో అబ్దుల్ రషీద్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాజేందర్, నందిగామ కార్యదర్శి ఆరిఫ్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలి



నర్సాపూర్: మాట్లాడుతున్న సీఐ షేక్‌లాల్ మధార్

నర్సాపూర్: పండగలను ఆయా మతాల వారు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ షేక్‌లాల్ మధార్ అన్నారు. శనివారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ఆవరణలో పీస్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హనుమాన్ జయంతి, రంజాన్ పండగలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్ఐ శివకుమార్, రెవెన్యూ, మున్సిపాలిటీ, విద్యుత్ శాఖలకు చెందిన పలువురు ఉద్యోగులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు, పలువురు కౌన్సిలర్లు, మత పెద్దలు పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): మతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు పండగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అల్లాదుర్గం సీఐ జార్జ్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, శాంతి కమిటీ సభ్యులు బల్‌రాం, బాల్‌రాజ్, భూమేశ్, పాపయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కరాటేతో క్రమశిక్షణ

వెల్దుర్తి(తూప్రాన్): కరాటేతో విద్యార్థులకు క్రమశిక్షణ అలవడుతుందని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు, ఎంఈఓ యాదగిరి, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో వెల్దుర్తి ఉన్నత పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థులు బ్లాక్ బెల్ట్ సాధించడంపై వారు అభినందించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పీడీ ప్రతాప్‌సింగ్ రాథోడ్‌ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సాంబయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ వెంకటేశం,ఉపాధ్యాయసిబ్బంది పాల్గొన్నారు.



బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

వైభవంగా రాములోరి రథోత్సవం

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని కోదండ రామాలయంలో జరిగిన బ్రహ్మోత్సవాల ముగింపులో భాగంగా శనివారం రాత్రి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి భక్తులతో కలిసి రథం లాగారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులున్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేటలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం రాత్రి శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను నూతనంగా తయారుచేసిన రథంలో ఉంచి గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. ఇటీవల రామాలయానికి రూ.15 లక్షలతో రథాన్ని స్థానిక టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళి పంతులు విరాళంగా అందజేశారు.



రథాన్ని లాగుతున్న భక్తులు

వాడీవేడిగా సహకార సమావేశం

సమావేశ బహిష్కరణ.. డైరెక్టర్ల నిరసన



మాట్లాడుతున్న సహకార సంఘం చైర్మన్ చంద్రం

రామాయంపేట(మెదక్): పట్టణంలో సహకార సంఘం సమావేశాన్ని శనివారం సంఘం చైర్మన్ బాదె చంద్రం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశం ప్రారంభం కాగానే సభ్యులు పోచమ్మల ఐలయ్య, దేవుని నర్సింలు గన్నీ బ్యాగుల అవినీతి విషయమై సంఘం చైర్మన్‌ను ప్రశ్నించారు. సభ్యుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో నిరసనగా ఇద్దరు డైరెక్టర్లు సమావేశాన్ని బహిష్కరించి గేటు ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సంఘంలో పెద్ద మొత్తంలో డబ్బులు దుర్వినియోగం అవుతుందని, ఈవిషయమై సహకార అధికారులు చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు. ఈవిషయమై సంఘం చైర్మన్ మాట్లాడుతూ.. సంఘంలో ఎలాంటి అవినీతి చోటు చేసుకోలేదన్నారు. సమావేశంలో సంఘం వైస్ చైర్మన్ సులోచన, డైరెక్టర్లు సుధాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, లద్ద నిర్మల, లక్ష్మి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు

పాపన్నపేట(మెదక్): నిత్యం చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని సీడీపీఓ స్వరూపరాణి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. చిరుధాన్యాలు శరీరానికి కావాల్సిన పోషకాలు అందిస్తాయన్నారు. చిరుధాన్యాలతో తయారు చేసిన పలు రకాల ఆహర పదార్థాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జగదీశ్వరా చారి, డాక్టర్ హరిప్రసాద్, సూపర్‌వైజర్ శ్రీదేవి, మాధవి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని బండపోతగళ్, చిట్కుల్ గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహారంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ గోపాల్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని భుజిరంపేట వెంకటాపూర్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు పోషకాహారంపై ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ శశికళ అవగాహన కల్పించారు.

టేక్మాల్(మెదక్): అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారాన్ని అందిస్తుందని జిల్లా కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ యూసూఫ్ అన్నారు. పోషణ పక్వాడ్‌లో భాగంగా మండలంలోని కుసంగి గ్రామంలో గర్భిణులు, బాలింతలకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఇందులో ఏఎన్‌ఎం దుర్గా, అంగన్‌వాడీ టీచర్‌లు ఇందిర, సుశీల, సరిత, ఆశవర్కర్ ఆర్యాంబ, అనురాధ తదితరులు ఉన్నారు.

కొల్చారం(నర్సాపూర్): చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో అంగన్‌వాడీల సేవలు అమోఘమని ఎంపీపీ మంజుల అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎంపీపీ, తహసీల్దార్ చంద్రశేఖర్ రావు, ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి జ్యోతి ప్రారంభించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, లక్ష్మీనర్సమ్మ, సంతోష, టీచర్లు, ఆయాలు, చిన్నారులు, బాలింతలు పాల్గొన్నారు.



పాపన్నపేట(మెదక్): అవగాహన కల్పిస్తున్న అధికారులు

వీఓఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



కౌడిపల్లి(నర్సాపూర్): ఎస్ఐకి వినతిపత్రం అందిస్తున్న వీఓఏలు

కౌడిపల్లి(నర్సాపూర్): వీఓఏల సమస్యలను పరిష్కరించి, వేతనాలు పెంచాలని ఐకేపీ వీఓఏలు సమ్మె చేశారు. శనివారం కౌడిపల్లి ఐకేపీ కార్యాలయం వద్ద వీఓఏల సంఘం ఆధ్వర్యంలో సమ్మె చేశారు. ఈ సందర్భంగా వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు ఏసు మాట్లాడుతూ.. ప్రభుత్వం వేతనాలు పెంచే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని చెప్పారు. అంతకు ముందు సమ్మెకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎస్ఐ శివప్రసాద్‌రెడ్డికి వీఓఏలు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు లాల్య, లలిత, జ్యోతి, స్రవంతి, సుధాకర్, స్వప్న, దేవా, స్వాతి, మాధవి పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం వెల్దుర్తిలో వీవోఏలు చేపట్టిన సమ్మెలో సంఘం అధ్యక్షుడు అశోక్, కార్యదర్శి రాజేశ్వరి, కోశాధికారి సృజన, ఉపాధ్యక్షుడు సంతోష్ కుమార్, ఉప కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమ్మెలో వీఓఏలు రాజేశ్వరి, స్వరూప, రమా, స్వప్న, సాయిలు, శంకర్, గుండయ్య తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్: మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన సమ్మెలో వీవోఏలు సంతోష, రేఖ, స్వప్న, శోభ, సంతోష, కవిత, బాలమణి, రేణుక, స్వరూప, ఆంజమ్మ, గౌరి, శ్రీలత, ఏల్లమ్మ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలో నిర్వహించిన నిరవధిక సమ్మెలో వీఓఏలు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో నిర్వహించిన సమ్మెలో వీవోఏ అధ్యక్షురాలు లలిత, వీవోఏ కార్యదర్శి రేణుక, సెక్రటరీ సునీత, రామలక్ష్మి, నాగరాణి, మంగ, నందిని, సౌందర్య, కవిత, లక్ష్మి, స్వప్న, రఫిత, తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్‌లో నిర్వహిస్తున్న సమ్మెలో వీవోఏల సంఘం కార్యదర్శి చల్లపల్లి సురేష్, కోశాధికారి సంజీవరెడ్డి, ఉపాధ్యక్షుడు మంజుల, వీవోఏలు సాయిలు, ప్రమోద్, నస్రీన్ బేగం, నాగేశ్వరి, అనిత, అశోక్, రమేష్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలో నిర్వహించిన నిరవధిక సమ్మెలో వీఓఏలు సరిత, స్వప్న, మాధవి చైతన్య, నాగమణి, మేమలత, లత, అంజనేయులు, నాగరాజు తదితరులున్నారు.